

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



ఆదివారం, 05 మే 2024

# కూటమి గెలుపు పక్కా... మెజారిటీ ఎంత వస్తుందనేదే లెక్క




* యువశక్తిని రాష్ట్ర ప్రగతికి ఇంధనంగా మార్చాలి
* రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా వైసీపీ ప్రభుత్వం మీద ప్రజల ఛీత్కారం కనిపిస్తోంది
* 15 ఏళ్ల బాలుడిని పెట్రోల్ పోసి తగులబెట్టి రూ.10 లక్షలు పరిహారం ఇస్తామన్న దుర్మార్గ ప్రభుత్వం ఇది
* పంట కాలువలు పూడిక తీయరుగానీ పేకాట కేంద్రాలకు రాష్ట్రాన్ని కేరాఫ్ చేశారు
* జగన్ భయపెట్టి నమస్కారం పెట్టించుకోవడం అలవాటు చేసుకున్నాడు
* ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టినవాడికి ప్రజల ఆస్తులు లాక్కోవడం ఓ లెక్క కాదు
* రేపల్లె వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'వైసీపీ ప్రభుత్వం పని అయిపోయింది. జగన్ ఓటమి ఖాయం అని తేలిపోయింది. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రజల్లో వైసీపీ ప్రభుత్వం మీద ఛీత్కారం కనిపిస్తోంది. ఎప్పుడెప్పుడు మే 13 వస్తుందా? ఈ ప్రభుత్వాన్ని సాగనంపుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నార'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. వైసీపీ ఓటమి, కూటమి విజయం రాష్ట్రంలో ఖాయం అయిపోయాయి. కూటమికే పీఠం.. పొత్తుదే ప్రభుత్వం అని ప్రజలెప్పుడో డిసైడ్ చేశారు. కూటమికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఎంత మెజారిటీ ఇస్తారనేదే తేలాల్సి ఉందన్నారు. శనివారం సాయంత్రం రేపల్లెలో జరిగిన వారాహి విజయభేరీ సభలో ఆయన ప్రసంగించారు. రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఎంపీ అభ్యర్థి శ్రీ కృష్ణ ప్రసాద్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. "జన సైనికుల అండతోనే ఎన్నో ఒడిదుడుకుల మధ్య పదేళ్లపాటు పార్టీని బలంగా నడపగలిగాం. జన సైనికులు, వీర మహిళల పోరాటమే నాకున్న బలం. అదే నన్ను ప్రధాని శ్రీ మోదీ గారి ముందు నిలబడి పొత్తు కోసం మాట్లాడేలా చేసింది. 151 మంది ఎమ్మెల్యేలు, 30 మంది ఎంపీలతో అరాచకాలు చేస్తూ, గూండాగిరీ చేస్తున్న ప్రభుత్వాన్ని, పేకాట క్లబ్బులు నడిపే ఈ ప్రభుత్వాన్ని తట్టుకుని నిలబడగలిగామంటే, కష్టకాలంలో టీడీపీకి మద్దతుగా నిలిచామంటే నా జన సైనికులు, వీర మహిళల బలమైన పోరాటాలే దానికి కారణం. జనసేన ఎంత బలపడింది అంటే ఐదు కోట్ల మంది ఆంధ్రులకే ధైర్యం నూరిపోసే స్థాయిలో నిలబడింది. అంతటి శక్తినిచ్చిన జనసైనికులకు ఎన్ని ధన్యవాదాలు తెలిపినా చాలదు.

## * అన్ని రంగాల్లో విఫలమైన ప్రభుత్వం ఇది

వైసీపీ ప్రభుత్వం మీద ప్రజల్లో ఎంత వ్యతిరేకత పెరిగిపోయిందంటే... మే 13 ఎప్పుడు వస్తుందా... ఎప్పుడు వైసీపీని ఇంటికి పంపిద్దామా అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. ఈ ప్రభుత్వంలో విద్య, వైద్యం, ఉపాధి, సాగునీరు, తాగునీరు, లా అండ్ ఆర్డర్.. అందని ద్రాక్షగా మారిపోయాయి. 7,300కు పైగా ఎయిడెడ్ స్కూళ్లు మూసేశారు. 60 వేల మంది స్కూలు పిల్లలు చనిపోతే ప్రభుత్వం పట్టించుకోలేదు. చదువుకుందామంటే ఫీజు రీ ఎంబర్స్మెంటు ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్ద పీట వేస్తాం. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంటు సౌకర్యం పునరుద్ధరిస్తాం. ఇంట్లో ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే అంత మందికి రూ.15 వేలు ఇస్తాం. వైసీపీ ప్రభుత్వం మూసేసిన ఎయిడెడ్ స్కూళ్లను తిరిగి తెరిపించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.



## * యువతకు ఉద్యోగాల ఊసే లేదు

18 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే ఈ ప్రభుత్వ ఒక్క పోస్టు ఇవ్వలేదు. ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం భర్తీ చేయలేదు. చదువుకున్న యువత ఉపాధి అవకాశాలు లేక మలమల మాడుతున్నారు. గత ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేసి ఉంటే పరిస్థితి ఇంకోలా ఉండేది. మీరు ఒక్క ఛాన్స్ ఇవ్వడం వల్లే జగన్ ఎంత ద్రోహం చేయగలడో అర్థం అయ్యింది. కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటాం. ఉపాధి అవకాశాలు రావాలి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు రావాలి. పెట్టుబడులు రావాలంటే స్థిరమైన రాజకీయ పరిస్థితులు రాష్ట్రంలో ఉండాలి. రాష్ట్రం కోసం ఎమర్జెన్సీ తరహాలో అన్ని పార్టీలు ఏకమవ్వాలి. ఆ అవసరాన్ని గుర్తించే ఇప్పటం సభలో వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని చెప్పాను. ఆ మాట మేరకు ఇప్పుడు టీడీపీ, బీజేపీలు కలసి వచ్చాయి. ప్రజలను కాపాడుకోవాలన్న ఆకాంక్ష ఉండబట్టే ఇది సాధ్యపడింది.

## * రాష్ట్రంలో వరి దిగుబడి తగ్గుతోంది

రేపల్లె నియోజకవర్గం పరిధిలో 1.5 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఇక్కడ కాలువలు, డ్రైనేజీల్లో పూడిక తీసే దిక్కు లేదు. తెలంగాణలో వరి దిగుబడి పెరుగుతుంది. రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో దిగుబడి పడిపోయింది. ఇక్కడ నాయకులకు పేకాట క్లబ్బులు నడుపుకునేందుకు సమయం ఉందిగాని కాలువల్లో పూడిక తీసేందుకు తీరిక లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో మూడు వేల మంది కౌలు రైతులు చనిపోతే పత్రికా ప్రకటనలు ఇచ్చి సరిపెట్టుకోలేదు.. వారి కుటుంబాలకు అండగా నిలబడాలని నిశ్చయించాను. నా వంతుగా ఒక్కొక్కరికి రూ. లక్ష సాయం చేశాను. అంతా బాగుండి పంట చేతికి వస్తేనే రైతుకి ఎకరాకి రూ. 25 వేలు, కౌలు రైతుకి రూ. 45 వేలు నష్టం వస్తోంది. ధరల స్థిరీకరణ తీసుకువచ్చినప్పుడే వ్యవసాయం లాభసాటి అవుతుంది. ఆ బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉంది. కేంద్రం ప్రారంభించిన ప్రధాన మంత్రి జల్ జీవన్ మిషన్ ద్వారా నిధులు అందుబాటులో ఉన్నా సద్వినియోగం చేసుకోలేదు. ఆ డబ్బులు ఎలా కొట్టేద్దామన్న ధ్యాస మినహా తాగునీటి అవసరాలు తీర్చలేని ప్రభుత్వం ఇది. ఈ జగన్ పచ్చటి చెట్లు నరికే స్వభావం ఉన్న వ్యక్తి. భూమి తాలూకు విలువ అతనికి తెలియదు. భూమిని తవ్వే అలవాటు తప్ప పైర్లు పెంచే అలవాటు లేని వ్యక్తి. అందుకే రైతు కష్టం అతనికి తెలియదు. సుదీర్ఘ సముద్ర తీరం ప్రాంతం ఉన్న రేపల్లెని పర్యాటకంగా అభివృద్ధి చేయొచ్చు. కాని ఇక్కడ చూస్తే పేకాటకు కేరాఫ్ అడ్రస్ గా మార్చారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చూసినా పేకాట క్లబ్బులు, మట్టి మాఫియాలు, దోపిడీలు, దాడులు తప్ప అభివృద్ధి లేదు. ఎవరైనా ప్రశ్నిస్తే గొంతు నొక్కేద్దామని చూస్తారు. భయపడితే సమాజంలో అభివృద్ధి రాదు. నేను మీకు ధైర్యం అవుతాను.

## * 15 ఏళ్ల బాలుడి ఆవేదన కనిపించలేదా..?

15 ఏళ్ల బాలుడిని పెట్రోల్ పోసి తగుల బెడితే రూ.పది లక్షలు పరిహారం ఇస్తామన్న దుర్మార్గ ప్రభుత్వం ఇది. మా అక్కను ఏడిపించవద్దు అని చెప్పిన పాపానికి అమర్నాథ్ గౌడ్ అనే బాలుడి మీద కక్ష కట్టి అత్యంత కిరాతకంగా పెట్రోల్ పోసి తగులబెట్టారు. ముఖ్యమంత్రి చిన్న గులకరాయి తగిలితేనే హడావిడి చేశారు. మరి ఆ బిడ్డది బాధ కాదా..? ఆ బిడ్డ తల్లిదండ్రులది బాధ కాదా. మోపిదేవి వెంకట రమణ రూ.పది లక్షలు పరిహారం ఇచ్చి అమర్నాథ్ గౌడ్ తల్లిదండ్రుల బాధ తీర్చగలడా? 15 ఏళ్ల బిడ్డ ప్రాణం ఖరీదు 10 లక్షలా? రేపల్లె రైల్వే స్టేషన్ లో భర్త కళ్ల ఎదుట దారుణంగా మహిళ అత్యాచారం జరిగితే హోంమంత్రి బాధ్యతారాహిత్యంగా మాట్లాడిన మాటలు క్రిమినల్స్ కి భయం లేకుండా చేశాయి. ఈ ఘటనలో శిక్ష పడి ఉంటే మరో ఆడబిడ్డని ఏడిపించేందుకు క్రిమినల్స్ ప్రయత్నిస్తారా? రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్య తీవ్రంగా ఉంది. బలమైన మంత్రులు, అధికారులు ఉంటేనే దీన్ని కంట్రోల్ చేయగలరు. కూటమి ప్రభుత్వం బలమైన లా అండ్ ఆర్డర్ తీసుకువస్తాం. ఆడబిడ్డకు అన్యాయం జరిగితే కానిస్టేబుల్ కూడా వారికి బలంగా నిలబడే అధికారం ఇస్తాం.

కొనసాగింపు 2వ పేజీలో...



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మే 2024






* నిజాంపట్నం పోర్టును పట్టించుకున్నది లేదు

నిజాంపట్నం పోర్టు పూర్తి చేసి ఉంటే ఉపాధి అవకాశాలు వచ్చేవి. పోర్టు అభివృద్ధి చేయకపోగా సూర్యలంక వద్ద ఉన్న మడ అడవులు ఆక్రమించి చెరువులు తవ్వేస్తున్నారు. 1500 హెక్టార్లు తవ్వేశారు. సముద్రానికి రక్షణ గోడ లాండి మడ అడవులు సృష్టించలేము. ఇలాంటి అడ్డగోలు దోపిడీలు చూస్తూ ఊరుకోము. జగన్ గుర్తు పెట్టుకోవాలి. కూల్చే వాడు ఉంటే కట్టే వాడు ఉంటాడు. దోపిడీ చేసే వాడు ఉంటే నిలువరించే వాడు ఉంటాడు. దాడులు చేసే వాడు ఉంటే తిరగబడే వాడు ఉంటాడు. జగన్ కి ఒక్క ఛాన్స్ ఇస్తే సాగు నీరు, తాగునీరు ఇవ్వలేదు. అమ్మ ఒడి ఒక్క బిడ్డకు మించి ఇవ్వడం లేదు. కూటమి మేనిఫెస్టో చూడండి. బాధ్యత తీసుకుంటాం. జవాబుదారీతనంగా ముందుకు వెళ్తాం. దివ్యాంగుల నెలవారీ పింఛను రూ. 6 వేలు ఇస్తాం. వృద్ధాప్య పింఛన్ రూ. 4 వేలకి పెంచుతాం. మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మెగా డీఎస్సీ, రైతుకి రూ. 20 వేలు సాగు సాయం ఇస్తాం. సాగునీటి కాలువల్లో పూడికలు తీయించి ఆయకట్టుని కాపాడుతాం.

* వైసీపీకి ఓటేయాలనుకునేవారు కూడా ఆలోచించండి

వైసీపీకి ఓటు వేస్తే కొరివితో తలగోక్కున్నట్టే. జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చాడు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్టులో మన ఆస్తులపై మనకు హక్కులు ఉండవు. జగన్ నిజాయతీపరుడని నమ్మి అధికారం ఇస్తే ప్రతి ఆస్తి తనఖా పెట్టేశాడు. ఒక్క విశాఖలోనే రూ.25 వేల కోట్ల ఆస్తులు తనఖా పెట్టాడు. చట్టం ఎందుకు చేశావంటే... కేంద్రం ముసాయిదా పంపింది అంటాడు. కేంద్రం ముసాయిదా పంపితే ప్రజల్ని అడిగి అమలు చేయాలి. ఈ చట్టంలో జగన్ కి లాభం కనబడింది. ఏ హక్కు లేకుండానే ఇళ్లలోకి వచ్చి ఆస్తులు లాక్కునే దారి కనిపించింది. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమల్లోకి వస్తే దొంగ చేతికి తాళం ఇచ్చినట్టు అవుతుంది. ఈ ముఖ్యమంత్రి భయపెట్టి గౌరవం పొందాలని చూస్తాడు. ఈ ముఖ్యమంత్రికి అంతా తనకు నమస్కారాలు పెట్టాలన్న పిచ్చి. శ్రీ చిరంజీవి గారు లాంటి వ్యక్తిని, శ్రీ చంద్రబాబు నాయుడు గారు లాంటి వ్యక్తిని ఇబ్బంది పెట్టిన వ్యక్తి. సగటు మనిషిని ఎందుకు ఇబ్బందిపెట్టడు. ఇలాంటి వ్యవస్థని పారద్రోలేందుకే మేమంతా త్యాగాలు చేసి మరీ కూటమి కట్టాం. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి వేయండి. ఎమ్మెల్యేగా శ్రీ అనగాని సత్యప్రసాద్, ఎంపీగా శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్ పోటీలో ఉన్నారు. వారికి ఓట్లు వేయమని అడుగుతున్నాం. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత మేము తీసుకుంటాం. కూటమి ప్రభుత్వం పెద్దన్నలా అందరి బాధ్యత తీసుకుంటుంది'' అని అన్నారు.

## వైసీపీది ''డబుల్ డి'' ప్రభుత్వం




* దాడులు, దోపిడీ తప్ప ప్రజలకు చేసిందేమీ లేదు
* పేకాట క్లబ్బులు, దందాలపై ఉన్న శ్రద్ధ... ప్రజలకు తాగునీరు అందించడంలో లేదు
* మనుషులకు స్వేచ్ఛ, భద్రత లేకుండా వైసీపీ చేసింది
* ఎస్సీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిన ప్రభుత్వం ఇది
* బీసీలపై అక్రమంగా 9 వేల కేసులు పెట్టారు
* వై.ఎస్.ఆర్. కంటే చాలా మంది మహానుభావులు ఈ నేల మీద పుట్టారు
* కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు ఆ మహానుభావుల పేర్లు పెడతాం
* గుడివాడ వారాహి విజయ భేరి బహిరంగ సభలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'రాజకీయ నాయకుల బూతులు, దాడులపై ట్యాక్స్ విధిస్తే దేశంలో నిధుల కొరత ఉండదని నాని పాల్కేవాలా చెప్పినట్లు... మన రాష్ట్రంలో వైసీపీ నాయకుల బూతులు, దాడులపై ట్యాక్స్ విధిస్తే ఉచిత విద్యను అమలు చేయవచ్చ'ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం ''డబుల్ డి'' ప్రభుత్వమని, దాడులు, దోపిడీ, బూతులు తిట్టడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. పేకాట క్లబ్బులు, దందాలు, ల్యాండ్ గ్రాబింగ్ చేయడానికి సమయం ఉన్న వైసీపీ నాయకులకు... రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చడానికి, ప్రజలకు రక్షిత తాగునీరు అందించడానికి మాత్రం సమయం లేదని విమర్శించారు. ఎంత మెజార్టీతో గెలుస్తామనే సందేహం తప్ప... వచ్చేది కూటమి ప్రభుత్వమేనని, వైసీపీ అవినీతి కోటలు బద్దలు కొట్టడం ఖాయమన్నారు. శనివారం మధ్యాహ్నం గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్ లో నిర్వహించిన వారాహి విజయభేరి బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. మచిలీపట్నం లోక్ సభ అభ్యర్థి శ్రీ వల్లభనేని బాలశౌరి, గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వెనిగండ్ల రాములను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. ''దశాబ్ద కాలంగా రాజకీయాల్లో ఉన్నాను. కిందపడ్డాను.. దెబ్బలు తిన్నాను... నలిగిపోయాను.. పోరాటాలు చేశాను.. అయినా నిలబడే ఉన్నాను. ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా ఎందుకు నిలబడి ఉన్నాను అంటే ఈ దేశం, ఈ నేల మీద ఉన్న మమకారమే. ప్రజల కష్టాలకు మన వంతు సాయం అందించాలన్న తపనతో రాజకీయాల్లో ఉన్నాను. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసిన శ్రీ చంద్రబాబు నాయుడు గారి లాంటి నాయకుడినే అన్యాయంగా జైల్లో పెడితే... రేపొద్దున్న ఈ కష్టం ఎవరికైనా రావొచ్చు. అందుకే వైసీపీ అరాచకాలను అడ్డుకట్ట వేయడానికి రాజమండ్రి వెళ్లి చంద్రబాబు గారిని కలిసి మద్దతు తెలిపాను.

* రోడ్లు గోతులు... నోట్లో బూతులు...

విజయవాడ-గుడివాడ, విజయవాడ – కంకిపాడు రోడ్లు చూస్తే గుంతలమయం. రోడ్ల మధ్యలో గోతులు ఉన్నాయో..? గోతుల మధ్య రోడ్లు ఉన్నాయో..? అనే సందేహం కలుగుతోంది. దీనిపై స్థానిక ఎమ్మెల్యే కొడాలి నాని గారిని ఏదైనా అడుగుదాం అంటే బూతులు తిడతాడు. రోడ్లు ఏమో గోతులు... ఆయన నోట్లో ఏమో బూతులు. నాని గారంటే నాకు వ్యక్తిగత కోపం ఏమీ లేదు. ఈ మధ్య వంగవీటి రాధా గారి పెళ్లిలో కలిసినప్పుడు పలకరించాను. గుడివాడ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఏ మూలకు వెళ్లినా ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. ఆక్వా సాగుతో భూగర్భ జలాలు విష పూరితం అయిపోయాయి. పేకాట క్లబ్బులు, దందాలు చేయడానికి ఉన్న సమయం... ప్రజలకు రక్షిత మంచి నీరు అందించడానికి ఆయనకు లేదు. అదే నా బాధ. ఏ వ్యక్తి అయినా ప్రజలకు ఇబ్బంది కలిగించినా, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించినా అది నా సొంత రక్తమైనా ఎదురు తిరుగుతాను. నేను ప్రజాస్వామ్యానికి ఇచ్చే విలువ అది.



* ఏ వ్యక్తికైనా స్వేచ్ఛ, భద్రత ముఖ్యం

వైసీపీ నాయకుల అవినీతి, అరాచకాలు, దాష్టీకాలను నిలదీస్తే బెదిరిస్తున్నారు. భయపెడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఒక స్థాయికి వెళ్లాక ఎవరూ దేనికి భయపడరు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఎదురు తిరుగుతారు. స్వేచ్ఛ, భద్రతే ఈ దేశానికి పట్టుకొమ్మలు. ఆ మధ్య అమెరికా వెళ్లినప్పుడు కొంతమంది తెలుగుదేశం మద్దతుదారులు... జగన్ అధికారంలోకి వచ్చాడండి. మేము అక్కడికి రాలేము. మమ్మల్ని ఇబ్బంది పెడతాడని ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశంలో మనకు స్వేచ్ఛ, భద్రత లేకపోతే ఎలా..? భూమికి వేళ్లూనుకున్న మనుషులు మనం. కృష్ణా నది ఈ నేలను ఎలా అంటిపెట్టుకొని ఉంటుందో మనమూ అంతే. ఎవరికో భయపడి ఎక్కడికి పారిపోతాం. ఎవరిని చూసి భయపడాలి..? జగన్ ను చూశా..? వైసీపీ నాయకులను చూశా..?. దమ్ము, ధైర్యం లేకపోతే బతుకెందుకు..? అన్నీ తెగించే రాజకీయాల్లోకి వచ్చాను. గుండెల్లో ధైర్యం నింపడానికే వచ్చాను. ఇప్పటం సభకు స్థలం ఇచ్చారని రైతుల ఇళ్లను ఈ ప్రభుత్వం కూల్చేసింది. ఎవరైనా మాట్లాడితే బెదిరిస్తారు. ఈ బెదిరింపులు ఇంకో తొమ్మిది రోజులు మాత్రమే సాగుతాయి.

* వంగి వంగి నమస్కారాలు పెట్టాలా..?

మాటకు చాలా విలువ ఉంటుంది. ఒక్కసారి మాట ఇస్తే ప్రాణాలు పోవాలి తప్ప మాట వెనక్కి తీసుకోకూడదు. 2021 ఇప్పటం సభలో వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని చెప్పాను. చాలా మంది పెద్దలు చాలా బాగా మాట్లాడావు... అయితే ఇదెలా సాధ్యం అని అడిగారు. మనసుంటే మార్గముంటుంది. కష్టాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీకి భుజం కాశాం. బీజేపీ అగ్రనాయకత్వంతో మాట్లాడి కూటమి కట్టాం. రాష్ట్రంలో అరాచకం పెచ్చుమీరిపోయింది. ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నిస్తే కిరాయి మూకలు, బ్లేడ్ బ్యాచ్ లతో బెదిరిస్తున్నారు. ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు పెడుతున్నారు. బీసీలపై అక్రమంగా 9 వేల కేసులు బనాయించారు. ఇవన్నీ బీజేపీ అగ్రనాయకత్వానికి చెప్పి కూటమిలోకి తీసుకొచ్చాను. రాష్ట్రంలో ఎవరూ బతకడానికి లేదు. అందరూ వాళ్లను చూసి భయపడాలి. జగన్ కుటుంబంలో వాళ్ల తాతగారి నుంచి పక్కవాడిది లాక్కోవడం వారికి అలవాటు. వెంకటనర్సయ్య అనే వ్యక్తికి చెందిన గనులను లాక్కొని ఆ కుటుంబం ఎదిగింది. చిరంజీవి గారు, మహేష్ గారు, ప్రభాస్ గారు ఈయనకు నమస్కారాలు పెట్టాలంటా..? వాళ్ల పనులు వాళ్లు చేసుకుంటారు. ఈయనకు ఎందుకు నమస్కారాలు పెడతారు?

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మే 2024






* మీ నాన్న కంటే ముందు చాలా మంది మహానుభావులు వచ్చారు

జగన్ అధికారం కోసం ఎన్టీఆర్ గారంటే గౌరవం ఉన్నట్లు నటించాడు. అధికారంలోకి వచ్చాక తప్పని పరిస్థితులలో ఆయన పేరును జిల్లాకు పెట్టాడు. అవసరం తీరిపోయాక హెల్త్ యూనివర్సిటీకి ఉన్న ఎన్టీఆర్ పేరును తీసేసి వాళ్ల నాన్న వైఎస్ఆర్ పేరు పెట్టకున్నాడు. వైఎస్ఆర్ గారిని అగౌరపరచాలని కాదు... యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు ఉన్నప్పుడు ఆయన పేరు తీసేసి వైఎస్ఆర్ గారి పేరు పెట్టాల్సిన అవసరం ఏముంది.? తెలుగువారి ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడికి ఆ మాత్రం గౌరవం ఇవ్వలేవా..? మీ నాన్న గారిని తగ్గించడం లేదు. మీ నాన్న కంటే ముందు చాలా మంది మహానుభావులు ఈ నేల మీద పుట్టారు. ఈ నేల వచ్చిందే శ్రీ పొట్టి శ్రీరాములు గారి బలిదానంతో. ఎవరైతే ఈ ప్రాంతం కోసం త్యాగాలు చేశారో కూటమి ప్రభుత్వం వచ్చాక వారి పేర్లు సంక్షేమ పథకాలకు పెడతాం. అంతే తప్ప ప్రతి పథకానికి జగన్ లా వారి నాన్న గారి పేరు, కుటుంబంలో వ్యక్తుల పేర్లు పెట్టం. ఇలా మాట్లాడితే జగన్ ఏమనుకుంటాడో అనే భయాలు నాకు లేవు. నా సినిమాలు ఆపుకుంటే ఆపుకోనీ.. నా తొలి ప్రాధాన్యం సినిమాలు కాదు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం. సినిమాలు ఈ రోజు ఉంటాయి పోతాయి. డబ్బులు వస్తాయి పోతాయి. మనం వదులుకోకూడనిది స్వేచ్ఛ. అది పోయిన రోజున ఎన్నివేల కోట్లు ఉన్నా నిష్ప్రయోజనం. 30కి పైగా కేసులు, 5 ఏళ్లుగా బెయిల్ మీద బయట తిరుగుతున్న వ్యక్తి వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని నియంత్రించడం సిగ్గుచేటు.

* 12 లక్షల ఎకరాల్లో సాగు తగ్గిపోయింది

నాడు– నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చేశాం అని గొప్పలు చెప్పుకునే జగన్ ... 7,300 ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలను మూసేశాడు. ఈ ఐదేళ్ల కాలంలో 5 ఏళ్ల నుంచి 18 ఏళ్లలోపు ఉన్న విద్యార్థులు దాదాపు 62 నుంచి 68 వేల మంది చనిపోయారు. 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యమైపోయారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా రైతుల కన్నీరే. కాలువల్లో కనీసం పూడికలు తీయలేదు. ఒకవైపు తెలంగాణలో వరి సాగు పెరుగుతుంటే... అన్నపూర్ణలాంటి మన రాష్ట్రంలో 12 లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. తండ్రి లేని బిడ్డను ఒక్క ఛాన్స్ ... ఒక్క ఛాన్స్ అంటే కరిగిపోయి అవకాశం ఇచ్చారు. ఆ నాన్న లేని బిడ్డ మన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశాడు. మెగా డీఎస్సీ అని చెప్పి మోసం చేశాడు. సీపీఎస్ రద్దుపై మాట తప్పాడు. ఉద్యోగులను వేధిస్తున్నాడు. టీచర్లను వైన్ షాపుల ముందు నిలబెట్టాడు. కనీసం గుంతలు పడిన రోడ్లను పూడ్చలేదు. చివరకు ఎస్సీ శ్మశానవాటికలో మట్టిని కూడా తవ్వుకునే స్థాయికి దిగజారిపోయాడు. అక్రమ మట్టి తవ్వకాలు ఆపేందుకు ప్రయత్నించిన ఉద్యోగులపై దాడులు చేయించాడు. ఇలాంటి వ్యక్తికి ఇంకోసారి అవకాశం ఇస్తే మన రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినట్లే. మాట్లాడితే నోరు పారేసుకునే స్థానిక ఎమ్మెల్యే నోరు కట్టడి చేయాలంటే శ్రీ వెనిగండ్ల రాము గుడివాడలో గెలవాలి. అలాగే కూటమి తరఫున మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి శ్రీ వల్లభనేని బాలశౌరి గారు పోటీ చేస్తున్నారు. వారిని భారీ మెజార్టీతో గెలిపించాల”ని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సభలో ప్రముఖ క్రికెటర్, జనసేన పార్టీ స్టార్ క్యాంపెయినర్ శ్రీ అంబటి రాయుడు, జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సహాయంతో తీర ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

* అన్ని రంగాల్లోనూ ఆదాయ వనరుల సృష్టి
* కూటమి ప్రభుత్వంలో తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తాం
* పేదలకు ఆరోగ్య భరోసానిచ్చే ఆరోగ్య బీమా పటిష్టంగా అమలు
* పోలీసు విధుల్లో రాజకీయ జోక్యం ఉండదు
* కూటమి గెలుపు ఖాయమైంది.. భారీ మెజార్టీని ఇవ్వండి
* అవనిగడ్డ వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: ‘గుజరాత్ తర్వాత దేశంలోనే అత్యంత భారీ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 974 కిలోమీటర్ల రాష్ట్ర సముద్ర తీర ప్రాంతంలో ‘నీలి విప్లవం’ తీసుకురావడం ద్వారా సంపద సృష్టిని సాధించవచ్చు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం కూడా నీలి విప్లవానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. బడ్జెట్ లో దీనికి తగిన నిధులను కేటాయించింది. దీన్ని ఉపయోగించుకొని ఆంధ్రప్రదేశ్ తీరంలో సందప సృష్టి జరగడమే కాదు... సముద్రాన్ని నమ్ముకొని ఉన్న లక్షల మంది మత్స్యకారుల జీవితాలను మారుస్తాం. యువతకు తీర ప్రాంతం ఆధారంగా అపారమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుంద’ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. మత్స్య సంపద కోసం వేటకు వెళ్లేవారికి జెట్టీలు, హార్బర్ల నిర్మాణమే కాకుండా, సముద్రంలో దొరికే అరుదైన సంపదను, కొత్త ఫిషింగ్ విధానాలు పెంపొందిస్తామన్నారు. విభిన్నమైన మత్స్యజాతులు, మొక్కల ద్వారా కొత్త ఆదాయం, ఉపాధి చూపిస్తామన్నారు. మత్స్యకారుల జీవితాలను పురోగమన దిశగా తీసుకెళ్లడంతో పాటు బీచ్ లను అభివృద్ధి చేసి పర్యాటకంగానూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. శనివారం సాయంత్రం అవనిగడ్డలో వారాహి విజయభేరీ సభలో ఆయన మాట్లాడారు. అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి శ్రీ మండలి బుద్ధప్రసాద్, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి శ్రీ వల్లభనేని బాలశౌరిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ .. “కేంద్రం సహాయంతో తీర ప్రాంతాన్ని సందపను సృష్టంచే గొప్ప ఆదాయ వనరుగా తయారు చేస్తాం. బీచ్ పర్యాటకం ప్రోత్సహించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తీర ప్రాంతంలో ఉన్న పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి బాట పడతాయి. ఈ అతి పెద్ద తీర ప్రాంతాన్ని మనసు పెట్టి అభివృద్ధి చేస్తే మత్స్యకారుల జీవితాలే కాదు... రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మార్చే గొప్ప అక్షయపాత్రగా మారుతుంది. దీనికి సమగ్ర ప్రణాళిక, కేంద్ర సహాకారంతో ముందుకు వెళ్తాం. మత్స్యకారులకు మొదటి నుంచి అండగా జనసేన నిలిచింది. వారి బతుకులను ఛిద్రం చేసే జీవో 217 ను వ్యతిరేకించాం. వారికి ప్రభుత్వం నుంచి ఏ చిన్న సమస్య వచ్చినా పోరాటం చేశాం. అలాగే కూటమి ప్రభుత్వంలో కూడా మత్స్యకారుల వేట విరామ సమయంలో రూ.20 వేల భృతిని అందిస్తాం. మత్స్యకారులకు మెరుగైన కోల్డ్ స్టోరేజీల సదుపాయం, మార్కెటింగ్ సదుపాయం పెంచుతాం. మత్స్యకారుల శ్రమను దోచే మధ్యవర్తుల నుంచి వారిని కాపాడుతాం. ఇలా ప్రతి రంగంలోనూ సంపద సృష్టి ద్వారా రాష్ట్ర ఆదాయ వనరులు పెంచే ఆలోచనలు, ప్రణాళికలను అమలు చేస్తాం.



* బడుగులకు అండగా నిలిచాం.. భవనాల్లో కూర్చొని చోద్యం చూడలేదు

కూటమి ప్రభుత్వం వస్తే అణగారిన వర్గాలకు, బడుగులకు అన్యాయం జరుగుతుందని వైసీపీ విషప్రచారం మొదలుపెట్టింది. వైసీపీ పాలనలో అణగారిన వర్గాలపై దాడులు జరిగితే జనసేన మొదట స్పందించింది. వారికి అండగా నిలిచింది. 15 ఏళ్ల బాలుడు అమర్నాథ్ గౌడ్ ను తోటలో పెట్రోల్ పోసి తగులబెడితే ప్రశ్నించింది మేము.. దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే నిలదీసింది మేము. డాక్టర్ సుధాకర్ ను మానసికంగా వేధించి, చనిపోయేలా చేసింది వైసీపీ. దళిత యువకులకు అన్యాయం జరిగితే, మళ్లీ వారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించింది వైసీపీ నాయకులు. బడుగు జీవులైన భవన నిర్మాణ కార్మికులను ఆకలి చావులతో క్రూరంగా ఈ ప్రభుత్వం చంపేసింది. వారి సంక్షేమ నిధి నుంచి అడ్డగోలుగా రూ.450 కోట్లు దోచుకున్నారు. వీళ్లు ఎన్నికల సమయం వచ్చేనాటికి బడుగులకు అన్యాయం అంటూ చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మే పరిస్థితి లేదు. ఆఖరికి వైసీపీ కార్యకర్తలు కూడా వీరి ప్రచారాన్ని నమ్మని దుస్థితి వచ్చింది.


* పోలీసులకు సంపూర్ణ విధి నిర్వహణ స్వేచ్ఛ

వైసీపీ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు అత్యంత దారుణంగా తయారయ్యాయి. వైసీపీ నాయకులకు జీ హుజూర్ అనకుంటే పోలీసులకు వేధింపులు తప్పని పరిస్థితి ఉంది. శాంతిభద్రతలు వైసీపీ నాయకుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. దీంతోనే రాష్ట్రంలో అరాచకాలు పెరిగాయి. ఓ మహిళను భర్త కళ్ల ముందే అత్యాచారం చేస్తే ఇలాంటివి సాధారణం అనే హోంమంత్రి రాష్ట్రాన్ని ఏమి కాపాడుతారు..? పోలీసులను వారి విధులు పక్కాగా నిర్వహించేలా ఎలా చూస్తారు..? పోలీసు శాఖలో ఒక కానిస్టేబుల్ కు రాజకీయ జోక్యం లేకుండా పని చేయమని స్వతంత్రత ఇస్తే చాలు.. అతడు అద్భుతంగా పనిచేయగలడు. శాంతిభద్రతలను కాపాడగలడు. వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా అది నాశనమై పోలీసు వ్యవస్థ చేతులు కట్టుకొని కూర్చోవల్సిన పరిస్థితి వచ్చింది. కూటమి ప్రభుత్వంలో పోలీసు విధుల్లో రాజకీయ జోక్యం ఉండదు. వారి విధులను చక్కగా నిర్వర్తించేలా చేస్తే... అద్భుతమైన శాంతిభద్రతలు సాధ్యమే. దీన్ని కచ్చితంగా అమలు చేస్తాం. ముఖ్యంగా మహిళల భద్రతకు తగు ప్రాధాన్యం ఇస్తాం. పాలకులు ఎవరూ పోలీసుల విధుల్లో జోక్యం చేసుకోరు.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 05 మే 2024






*** ఆరోగ్య బీమాతో పేదలకు భరోసా**

రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ నిధులను జగన్ విడుదల చేయడు. ఇప్పటికే రూ.1200 కోట్ల బకాయిలు పెండింగ్ ఉండిపోవడంతో ప్రైవేటు ఆస్పత్రులు రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ సేవలు నిలుపుదల చేశాయి. ఆరోగ్యశ్రీ అనేది పేదల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా తయారైంది. వారికి ఏ మాత్రం ఉపయోగపడని విధంగా ప్రభుత్వం తయారు చేసింది. పేరుకు 3000 రోగాలకు ఆరోగ్య శ్రీ వర్తింపు అన్న ప్రచారం తప్ప, క్షేత్రస్థాయిలో ఆరోగ్య శ్రీ ఏ రోగానికి వర్తిస్తుందో, సేవలు ఎక్కడ అందుతాయో కూడా తెలియని పరిస్థితి ఉంది. పేదలు ఆరోగ్య శ్రీ ఉన్న కార్పొరేట్ ఆస్పత్రికి వెళ్తే అక్కడ సిబ్బంది అదోలా చూస్తారు. ఆరోగ్య శ్రీకి ఏది వర్తిస్తుందో, ఏ రోగం వర్తించదో చెప్పరు. పేదలకు అనుకోకుండా కష్టం వస్తే ఏ ఆస్పత్రికి పరుగు తీయాలి..? వారు ఆరోగ్య శ్రీ కేసులను చూస్తున్నారా లేదా అయోమయంగా తయారైంది. మొత్తంగా రాష్ట్రంలో పేదవాడికి ఆరోగ్య భద్రత లేకుండా వైసీపీ చేసింది. దీనికి పరిష్కారంగా దేశంలోనే ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా పేద కుటుంబాలకు రూ.25 లక్షల ఆరోగ్య బీమాను కూటమి ప్రభుత్వం తీసుకొస్తోంది. దీనికి సంబంధించి ఏటా ప్రీమియంలను ప్రభుత్వమే చెల్లిస్తుంది. దీని ద్వారా పేదలు దర్జాగా ఏ కార్పొరేట్ ఆస్పత్రికి వెళ్లి అయినా సేవలు పొందవచ్చు. ఏ రోగానికి అయినా ట్రీట్మెంట్ తీసుకునే సౌలభ్యం ఉంటుంది. ఇప్పటి వరకు బ్రిటన్ వంటి దేశాలే వారి పౌరులకు ఇలాంటి భరోసా ఇచ్చేవి. మొదటిసారి దేశంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవనుంది. ఇది సంపూర్ణంగా పేదల బతుకు భరోసాగా నిలిచే ప్రక్రియ. ఇక సమాజంలో దివ్యాంగుల వెతలు, వారి జీవన స్థితిగతులు మనసుతో విన్నవాడిగా వారికిచ్చే పింఛనును కూటమి ప్రభుత్వంలో రూ.6 వేలకు పెంచుతున్నాం. వారి జీవన ఉన్నతికి ఇది భరోసా ఇస్తుంది. అలాగే వారికి అవసరం అయిన అన్ని సహాయాలు అందించేందుకు బలమైన కార్పొరేషన్ తీసుకొస్తాం.

*** ఆంగ్లం వద్దనలేదు.. తెలుగు మాధుర్యం చంపేయకండి అని చెప్పాం**

మాతృభాషలో వ్యక్తికరించే భావన అపురూపంగా ఉంటుంది. అలాగే ఓ జాతి అంతరించిపోవడానికి మొదటిగా వారి భాష అంతరించిపోవడం అనేది సూచిక. అందుకే తెలుగును రక్షించుకోవాలని చెబుతున్నాను. చిన్నారులకు ఆంగ్ల మాధ్యమ బోధన తప్పు అని, దాని వల్ల చెడు జరుగుతుందని ఎప్పుడూ చెప్పలేదు. మాతృభాషను రక్షిస్తూ, ఆంగ్లంలో నైపుణ్యం నేర్పితే బాగుంటుందనేది మా ఉద్దేశం. శ్రీ గుర్రం జాషువా గారి గబ్బిలం రచనలు చదవాలన్నా, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి సాహిత్యం అర్ధం చేసుకోవాలన్నా తెలుగు వంటి గొప్ప భాషను బతికించుకోవాల్సిన అవసరం ఉంది. ఆంగ్లం అనేది భాష మాత్రమే. తెలుగు భాష మనందరి ఉనికి. దాన్ని రక్షించుకుంటూ.. రానున్న అవసరాలకు తగినట్లుగా ఆంగ్ల సాధన చేయాలనేది జనసేన మొదటి నుంచి చెబుతోంది. పిల్లలకు ఆంగ్ల బోధనను మేం వ్యతిరేకించలేదు... వారిని మరింత గొప్పగా తీర్చిదిద్దేందుకు తెలుగును కూడా రక్షించాలని కోరుతున్నాం. దీన్ని మనసుతో వినకుండా, కేవలం రాజకీయాల కోసం వాడుకునే జగన్ కు తెలుగు గొప్పదనం ఏం తెలుస్తుంది.

*** ఆటోవాలాల నుంచి రూ.1000 కోట్ల జరిమానా వైసీపీ టార్గెట్**

కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టామని, దీనివల్ల ఆటోవాలాలు నష్టపోతారని చెబుతున్నారు. దీనికి సరైన పరిష్కారం చూపిస్తాం. ఇప్పటికే వారికి ఏడాదికి తగిన ఆర్థిక సాయం అందించే ఆలోచనను మేనిఫెస్టోలో పెట్టాం. కచ్చితంగా వారి ఇబ్బందికి సైతం తగిన పరిష్కారం చూపిస్తాం. వైసీపీ ప్రభుత్వంలో వాహన మిత్ర అంటూ రూ.10 వేలు డబ్బులు వేసి, రూ.1000 కోట్లు జరిమానాల రూపంలో లాగేశారు. కూటమి ప్రభుత్వంలో ఇది ఉండదు. అలాగే రోడ్లను పూర్తిస్థాయిలో పునరుద్ధరించడం ద్వారా వారికి నిర్వహణ భారం తగ్గుతుంది. అమరావతి రాజధానిగా ఉండే సమయంలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు కిరాయిలు బాగా ఉండేవి. వైసీపీ ప్రభుత్వంలో వారి పొట్ట కొట్టారు. మళ్లీ వారికి మంచి రోజులు వస్తాయి. పోలీసుల నుంచి, రవాణా శాఖ అధికారుల నుంచి వేధింపులు లేకుండా చూస్తాం.

*** అవనిగడ్డ సమస్యలపై ప్రత్యేక దృష్టి**

అవనిగడ్డను ఎడ్యుకేషన్ హబ్ చేయాలి. మెగా డీఎస్సీ వేయడం ద్వారా ఎంతో మంది ఆశావహులు ఈ ప్రాంతానికి శిక్షణ నిమిత్తం వస్తారు. అలాగే డీఆర్డీవో మిస్సైల్ టెస్టింగ్ యూనిట్ ఇక్కడ నెలకొల్పనుంది. ఇక్కడ రక్షణ పరీక్షలకు ప్రిపేర్ చేసే కేంద్రాలు వచ్చేలా చూస్తాం. దివిసీమ ఉప్పెన తర్వాత ఈ ప్రాంతంలో 51 గ్రామాలకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. దీన్ని పూర్తిస్థాయిలో తీర్చే బాధ్యత తీసుకుంటాం. అలాగే వంతెనలు, రోడ్లు బాగా లేవు. వాటికి తగిన నిధులు కేటాయిస్తాం. వానలు వస్తే డ్రైయిన్లు ఉప్పొంగి పంట పొలాల మీద పడుతున్నాయి. దీనికి తగిన పరిష్కారం చూపుతాం. రైల్వే లైను సదుపాయాన్ని తీసుకొస్తాం. కృష్ణా డెల్టా చివరి భూమి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. బ్రిడ్జిలు వేసి ఓటు అడగడానికి వస్తామని చెప్పిన నాయకుల మాయమాటలు నమ్మకండి. కూటమి ప్రభుత్వంలో ప్రతి మనిషికి సంపూర్ణ స్వేచ్ఛ, భద్రత కల్పించేలా పనిచేస్తాం. ఇప్పటికే రాష్ట్రంలో ప్రజా స్పందన చూస్తే కూటమి గెలుపు ఖాయమైందని అర్థం అవుతుంది. ప్రజలంతా భారీ మెజార్టీని ఇచ్చి కూటమిని నిండు మనసుతో ఆశీర్వదించాలి. మచిలీపట్నం కూటమి ఎంపీ అభ్యర్థిగా శ్రీ బాలసౌరి గారికి గాజు గ్లాసు గుర్తుపై, అవనిగడ్డ అసెంబ్లీ నుంచి బరిలో ఉన్న శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారికి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి'' అని కోరారు.

# పిఠాపురం పుర వీధుల్లో మారుమ్రోగుతున్న నినాదాలు






*** శ్రీ నాగబాబు పర్యవేక్షణలో ఎన్నికల ప్రచార ప్రక్రియ**

*** నెల రోజులుగా పిఠాపురంలోనే మకాం వేసిన శ్రీ నాగబాబు**

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పోటీ చేస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో జనసేన ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు గత నెల రోజులుగా పిఠాపురంలోనే ఉంటూ ఎన్నికల ప్రచార ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గం పుర వీధుల్లో ఏ మూలన చూసినా "జై జనసేన.. గాజు గ్లాసు గుర్తుకు మీ ఓటు..పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం వర్ధిల్లాలి.." అనే నినాదాలు మారు మ్రోగుతున్నాయి. ముఖ్యంగా మెగా కుటుంబం పిఠాపురం ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గం వ్యాప్తంగా శ్రీ నాగబాబు గారు చేపడుతోన్న రోడ్ షోలకు స్పందన లభిస్తోంది. శ్రీ నాగబాబు గారు నియోజకవర్గం అంతా పర్యటిస్తూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ, ప్రతీ ఒక్కరినీ పలకరిస్తూ ప్రచారం చేపడుతున్నారు. ఇప్పటికే మెగా ప్రిన్స్ శ్రీ కొణిదెల వరుణ్ తేజ్, శ్రీ వైష్ణవ్ తేజ్ పిఠాపురం ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనగా, ఈ నెల 5 న శ్రీ సాయి ధర్మ తేజ్ కూడా పిఠాపురంలో ప్రచారం చేయనున్నారు. మరో వైపు శ్రీ నాగబాబు గారు సతీమణి శ్రీమతి పద్మజా గారు పిఠాపురంలోనే ఉంటూ డోర్ టు డోర్ ప్రచారంలో భాగంగా ప్రతీ రోజూ ఒక్కో గ్రామంలో ప్రజలందరినీ కలుస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. జనసేన స్టార్ క్యాంపెయినర్లు.... ప్రముఖ సినీ నటులు శ్రీ హైపర్ ఆది, శ్రీ సాగర్ (ఆర్.కె. నాయుడు), శ్రీ జాని మాస్టర్, శ్రీ సుడిగాలి సుధీర్, శ్రీ గెటప్ శ్రీను, శ్రీ రైజింగ్ రాజు, శ్రీ దొరబాబు, శ్రీ సద్దాం, శ్రీ హరి, మరి కొంతమంది టెలివిజన్, సినీ నటులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి అభ్యర్థుల కోసం స్వచ్ఛందంగా ప్రచారం చేస్తూనే అవకాశం దొరికినప్పుడల్లా పిఠాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 05 మే 2024





## రాక్షసులు ఎన్ని కుట్రలు చేసిన గెలిచేది ధర్మమే



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థులను ఓడించేందుకు ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది ధర్మమమేనని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు తాడేపల్లిగూడెం మండలం తాళ్లపాలెం, ఉప్పరగూడెం, దండ గర్ర, లింగారాయుడు గూడెం, అమృతపురం, ఇటుకుల గుంట, మెట్ట ఉప్పరగూడెం గ్రామాల్లో శుక్రవారం రాత్రి టిడిపి జిల్లా అధ్యక్షుడు రామరాజు, నియోజకవర్గ టీడిపి అధ్యక్షుడు వలవల బాబ్జి, బిజెపి అధ్యక్షుడు ఈతకోట తాతాజీ కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ తనను ఓడించేందుకు అవినీతి నేత కుట్రలు పన్నుతున్నారని, పార్టీని పోలిన పార్టీని, బొలిశెట్టి శ్రీనివాస్ ను పోలిన మరో పేరును బరిలో నిలిపారని ఈ కుట్రలన్నింటిని ప్రజలే కుట్రతో తిప్పి కొడతారన్నారు. అదికారంలో ఉన్నంత సేపు ప్రజా శ్రేయస్సు మరిచి అవినీతికి ప్రాధాన్యం ఇచ్చిన రాజకీయ రౌడీని ప్రజలు తరిమి కొడతారన్నారు. జగన్ అరాచకాలకు అంతం పలికే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. రాబోయేది కూటమి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## శవ రాజకీయాలు చేయడం మానుకో జగన్ – బొలిశెట్టి శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: రాష్ట్రాన్ని అన్ని రకాలుగా విచ్ఛిన్నం చేసిన జగన్ శవ రాజకీయాలు ఇప్పటికైనా మానుకోవాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ హెచ్చరించారు. తాడేపల్లిగూడెం మండలం, మాధవరం లో టీడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీలతో కలిసి శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు నెలలుగా రాజకీయం లబ్ధి కోసం జగన్ వృద్ధుల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారని. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలను పక్కదారి పట్టించి తన మాట వినే అధికారులతో పింఛన్ల పంపిణీలో జాప్యం చేస్తూ వృద్ధుల ప్రాణాలు తీస్తున్నారు అన్నారు. ఈ వ్యవహారాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని మే 13న జగన్కు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి గా ఉన్న నాకు గ్లాసు గుర్తుకు, ఎంపీ అభ్యర్థిగా ఉన్న శ్రీనివాస్ వర్మ కు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ గ్రామానికి ఏమి ఇచ్చుకున్నా రుణం తీర్చుకోలేమని దేశ రక్షణలో పునీతులైన ప్రజలకు సేవ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ గ్రామంలో 3,000 మంది మాజీ సైనిక్ ఉద్యోగులు సైనికులు ఉన్నారని వారికి మిలటరీ కాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తామని పవన్ కళ్యాణ్ గారి స్వయంగా హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. టిడిపి నియోజవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రోడ్లన్నింటినీ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వేయిస్తామని, ఎర్రకాలువ అభివృద్ధి వంతెనని ఏర్పాటు కూడా తామే బాధ్యత తీసుకుంటామన్నారు. రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి తమ బాధ్యత అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అడుగడుగునా గ్రామంలోని టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలుకుతూ.. హారతులు ఇస్తూ బ్రహ్మరథం పట్టారు.



## కలికిరి ప్రజాగళం సభా స్థలిని పరిశీలించిన డా. పసుపులేటి

శతఘ్ని న్యూస్: తిరుపతి: జనసేన పార్టీ తరపున కలికిరిలో ప్రధాని నరేంద్ర మోడీ రానున్న సందర్భంగా సభా స్థలిని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర పీఏసీ సభ్యులు డా. పసుపులేటి హరిప్రసాద్ పరిశీలించారు. ప్రధాని నరేంద్ర మోడీ రానున్న సభకు కోఆర్డినేటర్ గా జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ సభ స్థలిని పరిశీలించిన తరువాత రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లరి కిరణ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి నల్లరి కిషోర్ కుమార్ రెడ్డిని కలిసి మోడీ రానున్న సభ గురించి చర్చించటం జరిగింది. సువర్ణాక్షరాలతో లిఖించేలా కలికిరి "ప్రజాగళం" సభను విజయవంతం చేయాలని కూటమి పిలుపు రేపటితో రాష్ట్రానికి జగన్ పీడ విరగడ కాబోతోందన్న నేతలు టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 8న కలికిరిలో నిర్వహించనున్న చారిత్రాత్మక ప్రజాగళం బహిరంగ సభకు మూడుపార్టీల ముఖ్యనేతల సారధ్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ప్రాంగణంలో పనులను టిడిపి, జనసేన చైర్మన్, బిజెపి ఉమ్మడి నాయకులతో చర్చించుకోవటం జరిగింది. ప్రధాని మోడీ హాజరుకానున్న ఈ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కదలిరావాలని ముఖ్యనేతలు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఈనెల 8వ తేదీ జరగనున్న ప్రజాగళం సభకు ప్రధాని మోడీ హాజరువుతున్నారు. కలికిరి ప్రజాగళం సభ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. మూడు పార్టీల ఆధ్వర్యంలో ఈ సభ జరుగుతోంది. ఏపీ చరిత్రలో అనేక పార్టీలు పొత్తులు పెట్టుకున్నాయి. రాష్ట్ర భవిష్యత్ కోసమే మూడు పార్టీలు పొత్తుపెట్టుకున్నాయి. కుల, మతాలకు అతీతంగా ప్రజలు పొత్తును ఆశీర్వదించాలి. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారంతా ప్రజాగళం సభలో పాల్గొని విజయవంతం చేయాలి. ప్రజలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోంది. జగన్ పాలనలో ప్రజలు 5 కోట్ల మంది ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రజల హక్కులను కాలరాశారు. జగన్ పీడ రాష్ట్రానికి విరగడ కాబోతోంది. అధికారులు స్వేచ్ఛగా పనిచేయాలి. ప్రజాస్వామ్యాన్ని పునరుజ్జీవింపచేసుకుని ఎన్నికలకు సన్నద్ధమవుదాం. కలికిరి సభలో అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి. జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. సభా ఏర్పాట్లకు పోలీసు డిపార్ట్ మెంట్ కూడా సహకరించాలి. ఇప్పటివరకు వైసీపీ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసింది. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సభను విజయవంతం చేస్తారని భావిస్తున్నాం.



## బోనెలకు మద్దతుగా నర్సీపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం


శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గ తెలుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి బోనెల విజయ చంద్ర సతీమణి బోనెల అనూష నర్సీపురం గ్రామం, పెద్ద వీధిలో ఇంటింటికి వెళ్లి బోనెల విజయ్ చంద్ర గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఆగురు మని, జనసేన పార్టీ వీర మహిళ బోనెల గోవిందమ్మ, ఖాతా విశ్వేశ్వరరావు, కర్రీ మణికంఠ జనసేన పార్టీ వీరమహిళలు, తెలుగుదేశం పార్టీ మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మే 2024




## శ్రీశ్రీశ్రీ వేగులమ్మ జాతర మహోత్సవ కార్యక్రమానికి హాజరైన జ్యోతుల

శతఘ్ని న్యూస్: పిఠాపురం: దుర్గాడ శ్రీ శ్రీ శ్రీ వేగులమ్మ (గ్రామ దేవత) అమ్మవారి జాతర మహోత్సవలలో భాగంగా శనివారం స్వస్తి శ్రీ చంద్రమాన శ్రీ కోధి నామ సంవత్సరం చైత్ర బహుళ ఏకాదశి నుండి శ్రీ శ్రీ శ్రీ వేగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు, జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు హాజరై ముందుగా శ్రీ వేగులమ్మ వారిని దర్శించుకుని, అనంతరం శ్రీ వేగులమ్మ వారి జాతర మహోత్సవ ఏర్పాట్లు గురించి ఆలయకమిటీ వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ దుర్గాడ గ్రామ దేవత అయిన శ్రీ వేగులమ్మవారు చాలా పేరు, ప్రతిష్ఠలు కల్గి, మహిమలు గల గ్రామదేవతని, గ్రామదేవత వద్దకు వచ్చి అనేకమంది భక్తులు తమ యొక్క మొక్కులు తీర్చుకొని, కోర్కెలు కొరుకొంటారు. కాబట్టి వేగులమ్మవారు జాతర మహోత్సవాలలో ఆలయకమిటీ వారికి ప్రజలు, భక్తులు సహకరించాలని దుర్గాడ గ్రామ ప్రజలను, భక్తులను జ్యోతుల శ్రీనివాసు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేగులమ్మ (గ్రామదేవత) కమిటి సభ్యులు, జాతర మహోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అన్నపానీయసదుపాయం కల్పించడం మా దంపతుల అదృష్టం




శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజవర్గం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి సేవ స్ఫూర్తితో, జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేశ్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి, సాయిప్రియసేవాసమితి చైర్మన్ జ్యోతుల గంగభవానీశ్రీనివాసు ఏర్పాటుచేస్తున్న శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం నందు ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతులకు గత 54వ వారాలుగా అన్నపానీయ సదుపాయమును కల్పించుచున్నారు. 55వ వారం అయిన ఈ శనివారం రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 500 మందికి అన్నపానీయంసదుపాయమును కల్పించారు. వడ్డన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పిఠాపురం నగరజనసేన నాయకులు అల్లంకిషోర్, దుర్గాడ గ్రామానికి చెందిన జ్యోతుల నాని, విప్పర్తి కృపాకర్, సాయిప్రియసేవా సమీతి సిబ్బంది రేలంగిసూర్య, విప్పర్తిశ్రీను, సాయిప్రియ సేవసమితి కార్యదర్శి మేకల కృష్ణ తదితరులు ఆహార పానీయ వడ్డనలో పాల్గొని రైతులకు తమ సేవలను అందించించారు. శ్రీమతి డొక్కా సీతమ్మఅన్నపానీయసదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్ లకు ప్రత్యేకమైన సేవలు అందిస్తూన్న వారిని ప్రత్యేకంగా సాయిప్రియసేవాసమితి చైర్మన్ జ్యోతుల గంగభవానీ శ్రీనివాసు చరవాణిలో వారిని ఆమె అభినందించారు.

## అనంతపురం అర్బన్ ఓల్డ్ టౌన్ నందు సార్వత్రిక ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్: జనసేన, టిడిపి, బిజెపి కూటమి ఉమ్మడి అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారిని మరియు అనంతపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థితో కలిసి అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరఘట్టం మండలంలో జనసేన, తెలుగుదేశం, బిజేపీ పార్టీల త్రిశూల వ్యూహం

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా శనివారం జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ పాలకొండ నియోజకవర్గంలో వీరఘట్టం మండలం వివిధ గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా పరిపాలన తీసుకురావడానికి, మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి పాలకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ గారిని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్థించిన జనసేన క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స పుండరీకం, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జిల్లా కార్యదర్శి బి.పి.నాయుడు, సయుక్త కార్యదర్శి జనసేన జాని, పుండరీకం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం దారులకు ప్రస్తుత బిజెపి ప్రభుత్వం వేతనాలు సకాలం లో అందిస్తున్నారు. జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీలు ఎన్.డి.ఏ కూటమిగా ప్రస్తుత ఎన్నికల్లో పోటీచేస్తున్నాయి. ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థులు అరకు పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి కొత్తపల్లి గీత కమలం గుర్తు, పాలకొండ అసెంబ్లీ అభ్యర్థి శ్రీ నిమ్మక జయకృష్ణ గాజుగ్లాస్ గుర్తు కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్లు కర్ణేన సాయి పవన్, వీరఘట్టం టౌన్ నాయకులు సరిపల్లి అచ్చుత రావు, నందివాడ పండు, ఉదయాన చరణ్, ముంజు సాయికుమార్, మాచర్ల చందు, రౌతు గోవింద రావు, దండెల సతీష్, దత్తి గోపాల్, దత్తి సంతోష్ వీరఘట్టం మండలం పరిధిలో వివిధ గ్రామంలోని ఉపాధి హామీ పథకం దారులను కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమిదే విజయం

శతఘ్ని న్యూస్: నెల్లూరు: మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు.చిల్లకూరు మండలం పారిచర్లపాలెం గ్రామంలో శనివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం ఎన్డీఏ అభ్యర్థుల విజయం కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అస్తవ్యస్తంగా మారిందని, రాజదాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలి పోయిందన్నారు. రాష్టాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వ సహకారంతో జనసేన, టీడీపీలు తీసుకుంటాయని తెలిపారు. జనసేన నాయకులు మనోజ్ కుమార్,మధు, మహబూబ్ బాషా, ఖాజ లు మాట్లాడుతూ ఎన్డీఏ హయంలోనే అభివృద్ధి సాధ్యమని, వైసిపి రాక్షస పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని, ఎన్డీఏ ను ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం సూపర్ సిక్స్, షణ్ముఖ వ్యూహం పదకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, యశ్వంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మే 2024






## శ్రీకాళహస్తి ఎన్.డి.ఏ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా శనివారం శ్రీకాళహస్తి పట్టణంలో సీతాలమ్మ గుడి జంక్షన్ నుండి ఫైర్ ఆఫీస్ జంక్షన్, బస్టాండ్ జంక్షన్, విఎంసి జంక్షన్, జయరామారావు వీధి జంక్షన్, బేరివారి మండపం జంక్షన్, బజార్ వీధి, తేరు వీధి, నెహ్రూ వీధి, సినిమా వీధి, బాబు అగ్రహారం, పి. వి. రోడ్డు గర్ల్స్ హై స్కూల్ మీదుగా ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థానానికి టీడీపీ సుధీర్ రెడ్డికి సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని, పార్లమెంట్ ఎంపీ స్థానానికి బీజేపీ వరప్రసాద్ కి కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఉమ్మడి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ గారు, నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## అడ్డతీగల పంచాయతీ పరిధిలో ఎన్.డి.ఏ కూటమి ప్రచారం



శతఘ్ని న్యూస్: రంపచోడవరం నియోజవర్గం: అడ్డతీగల పంచాయతీ పరిధిలో బూత్ నెంబర్ 107, 108 లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది జనసేన, తెలుగుదేశం, బిజెపి, పార్టీలు ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మిరియాల శిరీష దేవి ఎన్నికల గుర్తు సైకిల్ అరకు పార్లమెంటరీ ఎంపీ శ్రీమతి కొత్తపల్లి గీత గారు ఎన్నికల గుర్తు కమలం ఓటు వెయ్యాలని, బావుతరాల భవిష్యత్తు బాగుండాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని, ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది. అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, చెదల అంజి, కుప్పాల మణికంఠ, సింగిరెడ్డి వెంకన్న, అప్పాజీ, వెంకటేష్, ధనుష్ మరియు దితరులు పాల్గొన్నారు.

## భూమా అఖిల ప్రియకి మద్దతుగా ఇంటింటి ప్రచారం




శతఘ్ని న్యూస్: సిరివెళ్ల లోని యస్సి కాలనిలోని 109,108 బూత్ లో ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిల ప్రియా గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించాలని అఖిలమ్మకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసిన సిరివెళ్ల యస్సి కాలనీ జనసైనికులు, తెలుగుదేశం కార్యకర్తలు.

## జనసేనాని గెలుపుకోసం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



శతఘ్ని న్యూస్: కర్ణాటక రాష్ట్రం, చింతామణి తాలూకా చింతామణిలో జనసేన చింతామణి ఆర్మీ టీం మరియు మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ చింతామణి వారి ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో పవన్ కళ్యాణ్ గారి పేరు మీద అర్చనలు, పూజలు జరిపించి పవన్ కళ్యాణ్ గారు పిఠాపురంలో అత్యధిక మెజారిటీతో గెలవాలని విజయవంతంగా అసెంబ్లీలో అడుగు పెట్టాలని మెగా ఫ్యామిలీ అభిమానులు పవన్ కళ్యాణ్ అభిమానులు కలసికట్టుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిడ్డు, నాగరాజు, సాబుద్ధిన్సు, సునీల్, రమేష్, శ్రీనివాస్, హరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమెట్ట గ్రామంలో ఎన్.డి.ఏ కూటమి ఇంటింటి ప్రచారం



శతఘ్ని న్యూస్: పాలమెట్ట గ్రామంలో తోటపల్లి మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగరావు మరియు వీరఘట్టం మండలం అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో గాజు గ్లాస్ గుర్తుకి ఓటు వేసి నిమ్మక జయకృష్ణ గారికి ఒక్కసారి ఒక్క అవకాశం ఇవ్వండి అని ముందుగా గ్రామంలో ఉండే చర్చలను దర్శనం చేసుకోవడం జరిగింది ప్రభువా జయకృష్ణ గారిని ఆశీర్వదించండి ఈ గ్రామన్ని అభివృద్ధి చేసుకుంటాం అని ప్రార్థన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత మాచర్ల అనిల్, లింగాల చంటి, చింత ఉమా, కర్రీ జగదీష్, కర్రీ ఉమా, అలజంగి కృష్ణ, పారిశీర్ల వెంకట్ రమణ నివర్తి శశి కుమార్ మరియు జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శులు జనసేన జానీ బి పి నాయుడు, మత్స, కర్నెనా సాయి పవన్ మత్స వెంకట రమణ, పాలమెట్ట స్థానిక గ్రామ జనసేన టీడీపీ బీజేపీ నాయుకులు తోలాపు మన్మధరావు రఘు మండల పండు కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి శ్రీ నిమ్మక జయకృష్ణ గారికి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని గ్రామ ప్రజలు కి పిలుపునిచ్చారు.

## గురజాలలో ఎన్.డి.ఏ కూటమి ఇంటింటి ప్రచారం

శతఘ్ని న్యూస్: గురజాల: గౌరవనీయులు మాజీ శాసనసభ్యులు గురజాల నియోజవర్గం ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల మండలం పందిటివారిపాలెంలో ఇంటింటికి తిరిగి ఉమ్మడి మేనిఫెస్టో వివరించి, గురజాల నియోజవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు గారికి, మరియు నరసరావుపేట పార్లమెంటు ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్ధించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, నియోజవర్గ ఐటీ కోఆర్డినేటర్ మునగా వెంకట్, జనసేన నాయకులు.. దీకొండ కిరణ్, నకరికండి నర్సి, కంభంపాటి ముక్కంటి, పందిటి వారి పాలెం టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## వాల్మీకి, బోయల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపం, బుగ్గకాలువ నందు వాల్మీకి, బోయల ఆత్మీయ సమావేశంలో పొదిలి నరసింహులు గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా మరియు జనసేన పార్టీ నాయకులు శ్రీ రామ రామాంజనేయులు, జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీమతి దారం అనిత, టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరాం చిన్న బాబు, మాజీ టౌన్ బ్యాంకు చేర్మేన్ విద్యాసాగర్, మదనపల్లి జనసేన నాయకులు కుప్పాల శంకర, కోటకొండ చంద్రశేఖర్, ధరణి, శ్రీనాథ్, శేఖర్ మరియు వాల్మీకి కుటుంబ సభ్యులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

ఆదివారం, 05 మే 2024







## ధూళిపాళ్ళలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బొర్రా

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం: ధూళిపాళ్ళ గ్రామం, భాగ్య నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బొర్రా వెంకట అప్పారావు మరియు ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు చెల్లెలు రుద్రమదేవి. కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలని వివరిస్తూ జనసేన, బిజెపి, తెలుగుదేశం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ గారిని గెలిపించాలని మరియు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు జనసేన మరియు బిజెపి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సరిపల్లి, లిఖితపూడి గ్రామాలలో మన కోసం మన నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: సరిపల్లి మరియు లిఖితపూడి గ్రామాలలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్, టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, బీజేపీ ఇంఛార్జి మేకల సతీష్, మాజీ మంత్రి వర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు, కొవ్వలి రామమోహన నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ(చిన్న). ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, వలవల నాని, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, తోట నాని కొల్లు పెద్దిరాజు, వాతాడి ఉమ, బట్టు నాగేశ్వరరావు, సికిలి జోసెఫ్, గబిడి రత్నం రాజు, సరిపల్లి బాబ్జీ, కేదాసు కొండ, రేఖపల్లి సురేష్, దేవరపు భను, మోపిదేవి శ్రీనివాస్, మంచిగంటి నాగబాబు, గన్నాబత్తుల నరేష్, మంచిగంటి కొండ, కేదాసు రాంబాబు, కేదాసు బాలాజీ, బెల్లంకొండ నాని, లంకలపల్లి నాగేశ్వరరావు, పోతురాజు చిట్టిబాబు, మరిగిముల రాంప్రసాద్, అందే రామకృష్ణ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## మైలవరం జనసేన పార్టీలోకి చేరికలు




శతఘ్ని న్యూస్: మైలవరం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల గాంధీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య సమక్షంలో జనసేన పార్టీలోకి జాయిన్ అయిన మైలవరం గ్రామపంచాయతీ 12వ వార్డు మెంబరు ముద్దర నాగ వెంకట చిట్టిబాబు మరియు కుంటముక్కల సాయి, పసుపులేటి వెంకటేశ్వర రావు, తుమ్మలపల్లి ప్రభాకర రావు, ముత్యాల జమలయ్య, అంగిరేకుల గోపాలరావు, షేక్ బహదూర్, నాగబాబు వైసీపీని వీడి జనసేన పార్టీలోకి రావడం జరిగింది. కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించిన అక్కల గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పార్టీలో కష్టించి పనిచేయాలని కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా పార్టీలో జాయిన్ అయిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ పురమ సతీష్, రెడ్డిగూడెం-జి. కొండూరు మండల అధ్యక్షులు చాపల మడుగు కాంతారావు, ఎర్రబోలు నరసింహారావు, ఉపాధ్యక్షులు పాములపాటి సుందర్ రామిరెడ్డి, మండల నాయకులు, గ్రామఅధ్యక్షులు, జనసైనికులు పాల్గొన్నారు.

## రెల్లిలకు యావత్ సమాజం రుణపడి ఉంటుంది



శతఘ్ని న్యూస్: గుంటూరు: సూర్యోదయం కాకముందే విధుల్లో చేరి ప్రజలు విసర్జించిన మాలమూత్రాలను, చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ్య కార్మికులకు, రెల్లి సామాజిక వర్గానికి యావత్ సమాజం రుణపడి ఉంటుందని ఉమ్మడి టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం రెల్లి రాష్ట్ర యువనేత సోమి ఉదయ్ కుమార్, రాష్ట్ర కార్మిక సంఘ నేత సోమి శంకరరావులు ఆయనను మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య, ఒప్పంద కార్మికులకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఐదేళ్లలో నెరవేర్చలేదని విమర్శించారు. కార్మికుల కష్టాలపై, సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు. తాము అధికారంలోకి రాగానే కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర కార్మిక సంఘ నేత సోమి శంకరరావు మాట్లాడుతూ రెల్లి కులాన్ని తాను స్వీకరిస్తున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించటం మా ఆత్మగౌరవాన్ని ఇనుమడింప చేసిందన్నారు. జనసేనాని పిలుపుమేరకు కూటమి అభ్యర్థుల విజయానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెల్లిలు కృషి చేస్తున్నామని శంకరరావు అన్నారు. కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నాజర్ వలి, నాదెండ్ల రాము, సాయి, పులిగడ్డ గోపి, నాయక్, మిద్దె నాగరాజు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## వేడంగిలో జోరందుకున్న కూటమి ప్రచారం



శతఘ్ని న్యూస్: పాలకొల్లు నియోజకవర్గం, వేడంగి గ్రామంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎన్నికల ప్రచారం అభ్యర్థుల సతీమణుల రాకతో జోరందుకుంది. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీరమహిళలు టీడీపీ, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి రామానాయుడు సతీమణి సూర్యకుమారి, మరియు నరసాపురం పార్లమెంటరీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మ సతీమణి దేవి శ్రీనివాస వర్మ పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. వేడంగి గ్రామ ప్రజలు అడుగడుగునా వారికి నీరాజనం పట్టారు. ఈ ప్రచారయాత్ర కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది.

## పార్వతీపురం నియోజకవర్గంలో ఎన్.డి.ఏ కూటమి ఇంటింటి ప్రచారం



శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం: 15వ వార్డులో ఇంటి ఇంటికి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న పార్వతీపురం నియోజకవర్గం ఉమ్మడి టిడిపి అభ్యర్థి బోనెల విజయచందర్ ను అత్యధిక మెజారిటీతో సైకిల్ గుర్తుపై వేసి అదే విధంగా, కోత్త పల్లి గితా గుర్తు కమలంపై ఓటు వెయ్యాలి అని, గెలిపించాలని ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న పార్వతీపురం పట్టణం జనసేన పార్టీ నాయకురాలు గోర్లి మంగమ్మ, బోనెల గోవిందా అమ్మ, రాజన బాలుతో పాటుగా టిడిపి కౌన్సిలర్ లు, డి. శ్రీదేవీ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 05 మే 2024




## కోటికేశవరం గ్రామంలో ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థుల ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: రాజానగరం: కోరుకొండ మండలం, కోటికేశవరం, బొల్లెద్దుపాలెం, రాఘవపురం, గరగలంపాలెం గ్రామాల ఉమ్మడి ఆత్మీయ సమావేశం కోటికేశవరం గ్రామంలో జరిగినది.. ఈ కార్యక్రమానికి రాజమండ్రి పార్లమెంట్ ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థిని శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు, రాజానగరం నియోజకవర్గం ఎన్.డి.ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజానగరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, మాజీ శాసనసభ్యులు చిట్టూరి రవీంద్ర, నందమూరి రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా జీవించడానికి.. రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి రాజమండ్రి పార్లమెంట్ కూటమి అభ్యర్థిగా నాకు బాలట్ లో 4వ నంబర్ లో ఉన్న కమలం గుర్తుకు ఓటు వేయాలని...అలాగే రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గారికి బాలట్ లో 5వ నంబర్ లో ఉన్న గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు భారీగా పాల్గొన్నారు.

## దోసకాయలపల్లిలో ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థుల ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: కోరుకొండ మండలం, దోసకాయపల్లి, నందరాడ గ్రామాల ఉమ్మడి ఆత్మీయ సమావేశం దోసకాయలపల్లి గ్రామంలో జరిగినది.. ఈ కార్యక్రమానికి రాజమండ్రి పార్లమెంట్ ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థిని శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, రాజానగరం నియోజకవర్గం ఎన్.డి.ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజానగరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, మాజీ శాసనసభ్యులు చిట్టూరి రవీంద్ర, నందమూరి రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా జీవించడానికి.. రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి రాజమండ్రి పార్లమెంట్ కూటమి అభ్యర్థిగా నాకు బాలట్ లో 4వ నంబర్ లో ఉన్న కమలం గుర్తుకు ఓటు వేయాలని.. అలాగే రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గారికి బాలట్ లో 5 వ నంబర్ లో ఉన్న గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు భారీగా పాల్గొన్నారు.



## కేశవదాసుపాలెంలో ఎన్.డి.ఏ కూటమి ఇంటింటి ప్రచారం

శతఘ్ని న్యూస్: రాజోలు: కేశవదాసుపాలెం గ్రామంలో 7వ రోజు ప్రచారంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీలు బలపరిచిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవ వరప్రసాద్ మరియు అమలాపురం పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి శ్రీ గంటి హరీష్ మాధుర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన, టీడిపి, బీజేపీ గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు ఇంటి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు, బిసి డిక్లరేషన్ గురించి, ఎస్సీ ఎస్టీ సోదరులకు 19% ఉన్న రిజర్వేషన్ 12% అమలు చేస్తూ, 27 పథకాలు తొలగించిన మోసలను, కొత్త జీఓ ద్వార భూమి హక్కు మనకు లేకుండా చేసినా జగన్ రెడ్డి దిగిపోవాలి అని తెలియజేస్తూ ప్రజా సమస్యలు త్రాగు నీరు, డ్రైనేజ్, కరెంటు రోడ్లు, కాలువలు పూడిక తీత, తదితర సమస్యలు తెలుసుకుని. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇస్తూ ఉమ్మడి మేనుపెస్టూ వివరించి మన భవిష్యత్ బాగుండాలి అంటే ఎమ్మెల్యే అభ్యర్థికి గాజు గ్లాసు, ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై తమ అమూల్య మైన ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరాము ఈ ప్రచారంలో గ్రామంలోని జనసేన, టీడీపి బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పుంగనూరు నియోజకవర్గ జనసేన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న యల్లటూరు



శతఘ్ని న్యూస్: పుంగనూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శిపగడాల రమణ ఆధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు ముఖ్య అతిథిగా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన టిడిపి పుంగునూరు అసెంబ్లీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి గారిని మరియు రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిని మనందరి సమిష్టి కృషితో అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని జనసేన పార్టీ బలంగా వున్న పుంగనూరు నియోజకవర్గం కావున ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నడకే అని జనసైనికులకు తెలిపారు. యల్లటూరు శ్రీనివాస రాజుని ఘనంగా సత్కరించిన జనసైనికులు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామా శ్రీనివాస్, రాయలసీమ జోనల్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్, పుంగనూరు మండల అధ్యక్షులు విరూపాక్ష, టౌన్ అధ్యక్షులు నరేష్ రాయల్, సోమల అధ్యక్షులు భూషణ్ రాయల్, సదుం అధ్యక్షులు నాగ తేజ, పులిచెర్ల అధ్యక్షులు దేప మోహన్, రొంపిచర్ల అధ్యక్షులు శేఖర్ , పుంగనూరు మండల ఉపాధ్యక్షులు సుబ్బు, ఐటీ ఇంచార్జీ దేశది వికాస్, మండల ప్రధాన కార్యదర్శి హరీ నాయక్, కార్యదర్శి బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పయ్యావులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో జనసేన

శతఘ్ని న్యూస్: బెలుగుప్ప మండలంలోని కోనంపల్లి, గంగవరం, శిర్పీ, యలగలవంక తండా, నరసాపురం గ్రామాలలో ఉరవకొండ నియోజకవర్గ ఎన్. డి.ఎ కూటమి అభ్యర్థి అయిన పయ్యావుల కేశవ్ కు మద్దతుగా సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రజలకు తెలుగుదేశం, జనసేన, బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి జరుగుతుందని మహిళలకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అని, సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తారని, వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్ అని, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తారని, నిరుద్యోగ బృతి కింద నిరుద్యోగులకు నెలకు 3000 ఇస్తారని యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని, రైతులకు పెట్టుబడి సాయం అందించడం జరుగుతుంది అని మరియు ఇరుపార్టీలు ఇచ్చిన హామీలను ప్రజలకు తెలియజేశారు. ప్రచారంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్, బెలుగుప్ప మండల అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్, వజ్రకరూరు మండల అధ్యక్షులు అచ్చనాల కేశవ్, విడపనకల్లు మండల అధ్యక్షులు తలారి గోపాల్, కుడేరు మండల అధ్యక్షులు నగేష్, నాయకులు మధు, కృష్ణ, నాని, శివ, సతీష్, అభి, శివరాజ్ కుమార్, మర్రిస్వామి, రాజేష్, భీమేశ్, హరిశంకర్ నాయక్, శ్రీను నాయక్, రవి, లోకేష్, భద్ర, ధనుంజయ, సమర, చందు, నవీన్, సాయి మరియు జనసైనికులు పాల్గొన్నారు.

